చేనేత సప్తాహ అనుబంధం

కథానిక

కూటికోసం

శ్రీ ఆర్. సి. మల్లేశ్వర్

జీవితంలో సంసారం సుఖప్రదంగా వుండాలంటే సంసారం చీకు చింతా లేకుండా ఎలాగు సాగిస్తాడో వాడే యీ లోకం. దాసు ఆలాగు నే జీవనం చేస్తున్నాడు తానూ తన పెళ్ళాం బిడ్డలు హాయిగా కులాసాగా కాలాన్ని వెళ్ళబుచ్చుతున్నారు.

దాసు సాధారణ చేనేత కుటుంబీకుడు సొంతంగా గుడ్డలు తయారు చేసుకొని, బజారులో విక్రయించి వచ్చిన డబ్బుతో లోకంతో సంబంధం లేకుండా జీవించేవాడు దాసు. తనకు కలిగినదాన్తో పనిచేసుకొంటూ భావించి, తగినంత సహాయం యితరులకు గూడా చేసేవాడు. కాని కాలం మారుతూందిగా! అలాగే దాసు జీవితం గూడా మారిపోయింది

1948 సంవత్సరం రాగానే దాసు జీవితంక స్టాలకు గురికావలసి వచ్చింది. స్వంతగా చేనేత వృత్తిపై ఆధారపడి జీవితం జరిగే దాసుకు 1948 దరిద్రదేవతా విహారం మొదలు కావుంచింది. సంపాదించిన డబ్బు కాస్త; ఖర్చయిపోయింది. రానురాను జీవితం సుఖవంత మవుతుందని ఆశించిన దాసుకు కష్టాలు హెండయ్యాయి బ్రతుకే భారమైపోయింది.

స్వరాజ్య మొచ్చిందిగదా! మా కష్టాలు గట్టెక్కుతాయని సంతోషపడ్డాడు. దానికితోడు స్వరాజ్యం కోసం ఎన్నో కష్టాలుపాలై సేవచేశాడు కూడాను దాసు. కాని తన సంతోషానికి తగ్గ సుఖజీవనం యింట్లోలేదు. కారణం? చేయడానికి వృత్తిలేదు. తినడానికి తిండిలేదు. చేనేత వారికి రక్షణ పేరులో భక్షణ మొదలెట్టసాగారు కొందరు కాయకులు. ఇంతలో సంబరు నూలుకు కంట్రోలు పెట్టారు. కార్డు నూలుగా సంబరు నూలు పంపిణీ చేయడం వచ్చింది. దాసు కూడా నలుగురిలో పాటు నారాయణా యని రెండు మగ్గాలకు నూలు కార్డు సంపాయించగల్గాడు. కాని ఆ కాస్త నూలు తేవడానికి డబ్బులేదు. ఉన్న ఇల్లు తాకట్టు పెట్టి రెండు వందలు తెచ్చాడు ఆ డబ్బే పెట్టి సంబరు నూలే పదివేలని భ్రమపడి దానితోనే సంసారయాత్ర సాగించాడు

కాని కాలచక్రం తిరిగింది. దాసు జీవితంలో కూడా ఒక పుట త్రిప్పివేయబడింది కార్డులు పోయాయి. దాసు రెండువందల బాకీ మాత్రం మూడువందలై కూర్చుంది. ఆ ఉన్న ఇల్లు కాస్తతాకట్టు దక్కవీడి విక్రయానికొచ్చింది. దాసు యిల్లును కూడా విక్రయించివేశాడు. దాసుకు మిగిలింది పెళ్ళామూ బిడ్డలూ తప్ప మరేమీలేదు. జీవితం ఎలా గడపాలో దాసుకు మాత్రం తెలియదు. పొట్టకోసం ఉన్నవారిని ఆశ్రయించాల్సి వచ్చింది.

ఒకనాడు పరుల యిండ్లను కన్నెత్తి చూడనివాడు, తనవాడు పరులయిండ్లలో పొట్టకు ప్రాకులాడవలసి వచ్చింది. స్వాతంత్ర్యం కోసం ఎన్నో పడుకకింద బానిసత్వానికి, తనూ తన పెళ్ళాం వుండిపోయారు. నలుడలేక కాంగ్రెసు రాజ్యంలో మరలా కార్డుల పద్ధతి వచ్చింది. కాని డబ్బున్నవాళ్ళు, యిల్లున్న వాళ్ళు కార్డులు సంపాయించగలిగారు. దాసులాంటివాళ్ళు ఎలా సంపాదించగల్గుతారు. దాసు మాస్టరు దివాళా యిటిలో మూలికి తయారయ్యాడు. ఆనాటివరకు దాసు కుటుంబం గౌరవంగా బ్రతికింది. ఆనాటినుంచి గౌరవాన్ని గంగలో కలిపి మాసుడైన దాసు మానవుని క్రింద పశువులాగా లొంగిపోవాల్సి వచ్చింది

కుర్రాడికి రెండు సంవత్సరాలు చదువు చెప్పిస్తే ఆ కాస్త చదువూ పూర్తవుతుంది ఏదీ? ఎక్కడినుంచి చెప్పించగలడు డబ్బున్న వారికే చదువు. ఆ డబ్బు దాసుకులేదు చెప్పించేది. పొట్టకడవడానికే లేకపోతే కుర్రాడికి చదువేలా చెప్పించగలడు. తానూ తన జీవితం ఏ వృత్తిపై ఆధారపడి సుఖజీవనం అనే నావ నుంచి కష్టాలకడలిలోమునిగిపోయిందో; ఆ వృత్తిని తన కుర్రాడికి ప్రసాదించడానికి మాస్టరుదివాళా యింట్లో జీతానికి కుదిర్చాడు. కరువుగా బ్రతికిన కుటుంబం అప్రతిష్టపాలైంది పగలల్లా పెళ్ళాము తానూ కష్టపడితే రూపాయి న్నర. కష్టపడే అలిసిపోతే తిన్నని కొనడం? పప్పూ, బియ్యాలకా, ఉప్పూ, కట్టెల! తేనా రూపాయి న్నర? యింత దుర్భర జీవితం స్వరాజ్యంలో వుంటుందని దాసు ఏనాడూ కలగనలేదు. తాను కలగన్నదిమాత్రం ఊహా ప్రపంచం. తన కుమారుడు చదువు పూర్తిచేస్తాడని, ఏదో ఉద్యోగము సంపాదిస్తాడని, తానూ తన పెళ్ళాం హాయిగా వుంటామని? తనకూ తన పిల్లలకూ ఏదో ప్రభుత్వం దారి చూపుతుందని ఎన్నో కలలూ, ఆశలూ గన్నాడు. ఆ కలలూ, ఆశలూ నిరాశలైనాయి. దుఃఖభాజనమైన తన సంసారమే కడకు నిల్చింది.

తన యజమానికి దాసు జీవితంలో ఏర్పడిన ఒడిదుడుకులతో పనిలేదు. కాని ఆ ఒడిదుడుకుల్లో నలిగిన దాసు కరిగిపోయాడు, రక్తమాంసాలూ కావాలి. తెల్లవారగానే యజమాని అడుపు "ఏయ్ దాసూ, యవ్వాళ నేత పెయ్యాలి. ఆ నేత పూర్తిచేయాలి నువూ!" అంటాడు. దాసులో ఏర్పడిన నిస్పృహ నిరాశలకుతోడు. ఆరోగ్యక్షీణించడం సాగిందిపైపెచ్చు యజమాని దబాయింపులు. పెన్న కంటుకపోయే కడుపులో యిప్పుడో యింకో క్షణానికో ఆ దాసు జీవితం అన్నట్లుంది. అలాంటివాణ్ణికూడా యజమాని మాత్రం తనపని కావాలంటాడు ధనిక తత్వంలో వుండే రాక్షసత్వం యిదేనేమో?

ఎవరు ఏమయితే ఏం? ఎవరికావాలి. వారికి కావాల్సింది డబ్బు, అధికారము అవితప్ప వారికి యింకొకటి అనవసరం.

బయట నిలుచున్న యజమానితో కీచుగొంతుతో పాడు పడ్డ పూరిగుడిసె నుంచి బయటికొచ్చి; "బాబూ యీపూట మాకలులేవు ఓ రూపాయి యిప్పించండి" అన్నాడు ఆ మాట అనీ అనక పూర్వమే "మేమేం తవ్వుకరాలే డబ్బు ఆ నేత నీవు నేసిన తరువాత, విక్రయిస్తే వచ్చినడబ్బులో నీకు కూలి యివ్వాలి. నావద్ద కానీ లేదు" అన్నాడు. "త్వరగా నేచ్చిమగ్గంలో కూర్చో" అంటూ యజమాని పోయాడు.

ఇంకేమయినా మాట్లాడితే జాబాకీ చెల్లించి నేతేమద్దంచూచుకోమంటాడు యజమాని. ఇంక చేసేది లేక సరే నన్నాల్సివస్తుంది. చావకుండా బ్రతకుండా ఆ గంజినీళ్ళతో నే కాలంగడుపుతూవున్నాడు దాసు కాని ఎంత అనే మార్పు. విధికి విరామంటూ వుంటేగా?

నల్ల మార్కెట్టు నడంబడు నూలును కాశనంచేసింది. ఎక్కడి నూలక్కడ మాయమైంది. దానితో దాసులాంటి వారి ప్రాణాలూ కాస్త వూడిపోవడానికి సిద్ధమయ్యాయి నేయడానికి నూలులేదు. తినడానికి తిండిలేదు ఇట్లాంటి దుర్భరస్థితిలో దాసు లాంటి కుటుంబీకులు ఏమిచేయ్యాలో తికమకపడ్డారు. పిల్లల్నున్న వాయకులు, దాసులాంటి చేనేత కుటుంబాలు గురించి ఏమీ చేయలేక పోయారు. వాళ్ళ కష్టాలు కూడా వాళ్ళకు కనిపించలా ఎలా కనిపిస్తాయి. వాళ్ళ చుట్టూ వుండే ప్రపంచమంతా, నిండులూ వినోదాలూ, కారుల్లో షికార్లు, మేడవాడల్లో కాపురం లాంటివన్నీ దాటి తేగా వీళ్లు కనిపించేది.

యజమాని ఆర్డరు ప్రకారం దాసు మగ్గందగ్గర కాళ్ళాడు కాని పనిచేయడానికి శక్తిలేదు కడుపులో కాల్తూ వుంటే కాళ్ళూ చేతులూ పనెట్లా చేస్తాయ్? ఒక్క రూపాయి ప్రసాదించమని దోసిలొగ్గితే; గ్రుక్కెడు నీళ్ళు కూడా పుచ్చుకోకుండా ఒక ఊపిరాడకుండా చచ్చాడు యజమాని దిక్కు తోచని దీనావస్థలో దాసు యింటి ముఖం పట్టాడు అలసి సొలసిపోయి ఒటి వుంటేగా, పాడుపడ్డ పూరి కొంప ఆదీ యజమాని స్థలంలో వేసి పాకే.

ఇంట్లో కాలుపెడితే కుర్రాడి ఏడ్పు. "అమ్మా బువ్వ పెట్టవే" అని "నాకు అన్నం లేకపోతే ఎలాగే నేను నేతనేసేది. ఇవ్వాళ పూర్తి చెయ్యకపోతే యజమాని కొడతాడు" అని పెద్దాడిగోల. అన్నీ వింటూ యింట్లో అడుగుపెట్టాడు దాసు. "ఏమండీ! పట్టి చేతుల్తో వచ్చాడు. యజమాని ఏమన్నారు. మనమైతే ఎలాగయినా పస్తుంటాంగాని, పిల్లాళ్ళా వుండగ కలరండీ?" అంటూ యిల్లాలు తన ధర్మం నెరవేర్చింది

ఆయిల్లూ, పెళ్ళాం పిల్లల్ని చూస్తే దానికు ఏమీ లోచక పిచ్చి పిచ్చి పట్టినట్టు అయిపోయాడు. ఆ పిల్లలు ఆకలికి తట్టుకోలేక పోతున్నార